మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి

ఆదివారం 21 ఏప్రిల్ 2024 పేజీలు 8

# భూకబ్జాదారుల భరతం పడతా..

- బాలానగర్‌లో కబ్జాకు గురైన భూములపై అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు
- మాజీ ఎమ్మెల్యే జడ్చర్లను సర్వనాశనం చేశారు!
- వారాహి ఇన్రా్ఫ యజమాని ఎవరో ఆయనకు బినామీ ఎవరో ప్రజలకు తెలియాలి
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఫైర్
- నా స్వార్థం కోసం కాదు.. పేద ప్రజల కోసం తన పోరాటమని వెల్లడి
- వారాహి ఇన్రా్ఫ వెంచర్లో భూదాన్, అసైన్ భూములు కబ్జాకు పాల్పడ్డారని ఆరోపణలు ?
- అధికారులు చర్యలు తీసుకోకుంటే జూన్ 4 తర్వాత ఇక్కడ నిరాహార దీక్షకు పూనుకుంటానని వెల్లడి



**బాలానగర్ మేజర్ న్యూస్:** బాలనగర్ మండలంతో పాటు జడ్చర్ల నియోజకవర్గంలో ప్రభుత్వ, భుదాన్, లావణ్య భూములను కబ్జాకు పాల్పడిన వారి భరతం పడతానని మాజీ ఎమ్మెల్యే జడ్చర్లను సర్వనాశనం చేశారని, నియోజకవర్గంలో ఎక్కడ చూసినా భూధన్ భూములు, అసైన్ భూములను రిజిస్ట్రేషన్ చేయించి అక్రమాలకు పాల్పడ్డారని ? జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆరోపించారు. శనివారం ఈ మేరకు బాలనగర్ మండల కేంద్రంలోని పెద్ద చెరువు దగ్గర ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. వరాహి ఇంప్రా పేరు మీద ఈ వెంచర్ పేరు పైన ఈ భూమి రిజిస్టర్ అయి ఉందని, ఈ వెంచర్ యజమాని ఎవరికి బినామీయో ప్రజలకు తెలుసునని పేర్కొన్నారు. వెంచర్ నిర్మాణం కోసం సహజ సిద్ధంగా ఉన్న కాలువను మార్చరని, తద్వారా పక్క పొలాల రైతన్నలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. 18 ఎకరాలలోపు 12ఫీట్ల మట్టి వేశారని,! మాజీ ఎమ్మెల్యే ప్రజాసమస్యలను భూకబ్జాలను పట్టించుకోలేదని, నన్ను అలానే ఉండమంటారా అని ప్రశ్నించారు. భూదాన్ భూములు గాని, అసైన్ భూములు గాని రిజిస్ట్రేషన్ చేయించిన వారిపైన ఎంక్వయిరీ జరుగుతుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పత్రికా విలేకరులకు స్వేచ్ఛ లేదు.. గెలిచిన ఎమ్మెల్యేగా నాకు తెలియకుండా ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఇలా చేయడానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులకు సిగ్గు ఉండాలని అన్నారు. బీఆర్ఎస్

మిగతా 2లో



# సీఎం రేవంత్ నీ భాష మార్చుకో

- ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయిన నీవు నా గురించి మాట్లాడుతావా?
- అభివృద్ధిలో దొంగ డ్రామాలు ఆపండి
- కాంగ్రెస్‌ది నీచ సంస్కృతి
- బిజెపి ఎంపి అభ్యర్థి డికె అరుణ



**మహబూబ్‌నగర్‌బ్యూరో, మేజర్‌న్యూస్:** ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సియం స్థాయిని మరిచి మాట్లాడుతున్న భాష వెంటనే మార్చుకోవాలి అని బిజెపి ఎంపి అభ్యర్థి

మిగతా 2లో

## రిటర్నింగ్ అధికారులకు ఈ.వి.యం., వి.వి. ప్యాట్లు అందజేత



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మొదటి ర్యాండమైజేషన్ తర్వాత ఈ.వి.యం., వి.వి.ప్యాట్‌లను గద్వాల, అలంపూర్ నియోజకవర్గల రిటర్నింగ్ అధికారులకు అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి బి.ఎం సంతోష్ అన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు కలెక్టరేట్‌లో గల ఈవీఎం గోడౌన్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి గోడౌన్ తాళం తీసి ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించిన ఈ.వి.యం లను రిటర్నింగ్ అధికారులకు అందజేసి స్ట్రాంగ్ రూమ్ లకు తరలించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. శనివారం ఇవిఎం గోడౌన్‌లో ఉన్న ఈ.వి.యం లకు మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి అయినందున పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ఉపయోగించాల్సిన ఈ.వి.యంలు, కంట్రోల్ యూనిట్లు, బ్యాలట్ యూనిట్లు ,వి.వి ప్యాట్ లను జిల్లా ఎన్నికల అధికారి ఆయా నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులకు అందజేసి స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించి భద్రపరచాలన్నారు. గద్వాల్ నియోజక వర్గం బ్యాలెట్ యూనిట్లు 378, కంట్రోల్ యూనిట్లు 378, వివిప్యాట్ లు 424 కేటాయించగా, అలంపూర్ నియోజక వర్గానికి బ్యాలెట్ యూనిట్లు 363 కంట్రోల్ యూనిట్లు 363, వివిప్యాట్ లు 407 లను కేటాయించడం జరిగిందని ఎన్నికల అధికారి తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్‌లు అపూర్వ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లు, ఆర్.డి.ఓ రామ్‌చందార్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నరేష్, తహసిల్దార్లు, ఎన్నికల సిబంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు ఉన్నారు

## మార్నింగ్‌వాక్‌లో డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

**వనపర్తిటౌన్, మేజర్‌న్యూస్:** బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ వనపర్తి పట్టణంలో శనివారం మార్నింగ్ వాక్‌లో పాల్గొన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం, ఎకో పార్క్‌లో మార్నింగ్ వాక్‌లో పాల్గొన్న ఆయన వాకర్స్‌తో మాట్లాడి, వారితో కొద్దిసేపు షటిల్,క్రికెట్ ఆడారు. అనంతరం మర్రికుంట సంతలో వ్యాపారస్తులను కలిసి క్రయ, విక్రయాలను, వారి సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ యార్డ్‌లో హమాలీలతో, స్థానికులతో కలిసి వారి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో అల్పాహారం స్వీకరించారు. ఆయనతో పాటు మార్నింగ్ వాక్‌లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ మీడియా ఇంచార్జి అభిలాష్ రావు, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్, ఎస్టీ సెల్ నాయకులు జాత్రు నాయక్, చంద్రశేఖర్ నాయక్, మీడియాకన్వీనర్ నందిమల్ల అశోక్, కౌన్సిలర్లు నాగన్న యాదవ్, బండారు కృష్ణ, పరంజ్యోతి, కంచ తిరుమల్, రవి, ఆవుల రమేష్, నీల స్వామి, సూర్యవంశం గిరి, దేవర్ల నరసింహ, చీర్ల శ్రీనివాసులు, జేఏసీ వేణు గోపాల్, సునీల్ వాల్మీకి, గడ్డం మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## అకాల వర్షం నేలకొరిగిన వరి పంటలు





**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని. శనివారం నాడు. అకాల వర్షం చిరుజల్లులు రావడంతో. పెద్ద రాజమూర్ చిన్న రాజమూర్. ఇలా తదితర గ్రామాలలో చేతికొచ్చిన వరి పంటలు నేలకొరిగాయి. నెలకొరిన వరి పంటల రైతుల దగ్గరకు ఆయా గ్రామాల మండల అగ్రికల్చర్ వ్యవసాయ అధికారుల. బృందం. వెళ్లి సందర్శించడం పరిశీలించడం జరిగిందని. వరి పొలాల్లో జీరో. పాయింట్. 1.5-. శాతం మాత్రమే నష్టపోయిందని. పొలాలు అన్ని నేల కోరినప్పటికీ. ఎక్కువగా వరి ధాన్యపు రాసులు రాళ్ళలేదని ఇలాంటి నష్టం జరగలేదని అధికారులు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో రాజేంద్ర అగర్వాల్. ఏఈఓ లు వ్యవసాయ బృందం. తదితరులు పాల్గొన్నారు.

## భూకబ్జాదారుల భరతం పడతా..

(మొదటి పేజీ తరువాయి)

నాయకులు కబ్జాలు చేస్తుంటే పార్టీ కార్యకర్తలు నాయకులు అండగా ఉండడం సిగ్గుచేటన్నారు. రైతుల సమస్యల పైన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఏనాడైనా నిలబడరా మీరు? అని నిలదీశారు. భూకబ్జాలో మాకేమన్నా ఇందులో లావాదేవీలు ఉన్నాయా అని ప్రశ్నించారు. వారాహి ఇన్ఫ్రా యజమాని ఎవరు ఆయన ఎవరికి బినామో ప్రజలకు తెలియదా అని ప్రశ్నించారు. దొంగ దారిన పర్మిషన్స్ తెచ్చుకొని రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందన్నారు. చీఫ్ సెక్రటరీకి, కలెక్టర్‌కి, ఏడిమైన్స్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. పాతకాలవలు మూసివేసి కొత్త కాలువలు తవ్వడం ఇలాంటి అక్రమాలకు పాల్పడ్డారన్నారు. కబ్జాలకు గురైన భూములపై అధికారులు చర్యలు తీసుకోకుంటే జూన్ 4వ తేదీ తర్వాత ఇక్కడే నిరాహార దీక్ష చేపడతానని స్పష్టం చేశారు. పర్మిషన్ ఇచ్చిన అధికారులు కట్టమీదకి రావాల్సిందేనని డిమాండ్ చేశారు. 1956 ముందు లేని పట్టాను ఆ తర్వాత ఎలా చేసింద్రో రెవెన్యూ డిపార్ట్మెంట్ చెప్పాలని అన్నారు. ఇ వెంచర్ కి రోడ్డు ఎక్కడి నుంచి ఉందో చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రేపు ప్లాట్లు కొన్న వాళ్ళ పరిస్థితి ఏంటి, చెరువు నిండి ఈ వెంచర్ లోకి వస్తే ప్లాట్లు కొన్నవాళ్ళ పరిస్థితి ఏంటో ఒకసారి మనమందరం అర్థం చేసుకోవాలన్నారు. వెంచర్ యజమానులు పైళ్లను సైతం తారుమర్రు చేశారో లేదు తెలియాలంటే ఫోరెన్సి ల్యాబ్ పంపించాల్సిన అవసరం ఉందన్నారు. ఫైల్ నెంబర్ తెలియకుండా దిద్దారని ఆరోపించారు. వీటన్నిటికీ అధికారులు సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. నేను నా కోసం కొట్లాడట్లేదు.. నా స్వార్థం కోసం పనిచేయడం లేదు.. ప్రజల కోసం పనిచేస్తున్నానని తెలిపారు. ఎడి మైన్స్ ఫీల్డ్ కొచ్చినప్పుడు 12 ఎకరాల 30 గుంటల భూమిలో మూడు మీటర్ల మట్టి వేశారని ఇచ్చిన ఇన్ఫెక్షన్ రిపోర్ట్ అని, దీనికి దాదాపు 46 లాక్స్ 59 వేలు, పెనాల్టీగా ఐదు కోట్ల రూపాయలు విధించారన్నారు. కమర్షియల్ ల్యాండ్ గా కన్వర్ట్ అయినప్పటికీ ఏడి మైన్స్ అధికారి వ్యవసాయ భూమిగా చూపించారని అన్నారు. దీనిపైన యాక్షన్ తీసుకోవడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉంది కానీ.. తనకు గత రెండు రోజుల క్రితం ఈ రిపోర్ట్స్ లభించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇదే విషయంపై మైనింగ్ ఎడికి ఫోన్ చేస్తే తన నెంబర్ను బ్లాక్ లిస్టులో పెట్టారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చెరువులు కుంటలు కాలువలు కబ్జాలు చేసుకుంటూ పోతే భవిష్యత్ తరాలకు మనం ఏమి అందిస్తామని ప్రశ్నించారు. మరి ఎమ్మెల్యే ఆరోపణలపై అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకుంటారు వేచి చూడాలి.

## నీ భాష మార్చుకో

(మొదటి పేజీ తరువాయి)

డికె అరుణ అన్నారు. శనివారం సాయంత్రం తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పాలమూరు అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ నాయకులు దొంగ డ్రామాలు ఆడుతున్నారు అని విమర్శించారు. జిల్లాకు అది చేశాం, ఇది చేశాం అని దొంగ ఏడ్పులు మానండి. కాంగ్రెస ది మొదటి నుండి నీచ సంస్కృతి అని ఆమె విమర్శించారు. మహబూబ్‌నగర్‌లో పార్టీ అభ్యర్థి ఓడిపోతున్నారని భయంతో కాంగ్రెస్ నాయకులు ఏది బడితే అది మాట్లాడుతున్నారు. ఎన్నికల కోడ్ వచ్చాక ముఖ్యమంత్రి 5 సార్లు వచ్చి వెళ్ళారు అని ఆరోపించారు. ఆరు గ్యారంటీల గురించి మాట్లాడకుండా వ్యక్తిగతంగా తనపై విమర్శలు చేయడం విడ్డూరం అని అన్నారు. ఎంపిగా, సియంగా రేవంత్ రెడ్డి పాలమూరు కోసం ఏమి చేశాడో ప్రజలకు తెలుపాలి. ఒక మహిళను పట్టుకొని దొరసాని, తొక్కుతా అని మాట్లాడడం సియం స్థాయికి తగదు. ప్రాజెక్టుల కోసం ఏనాడైన కొట్లాడినవా? ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయిన నీవు నా గురించి మాట్లాడుతావా? అని ప్రశ్నించింది. నోటికొచ్చినట్లు మాట్లాడుతే సహించేది లేదు. రైతు ఋణమాఫీ గురించి బూటకపు వాగ్దానాలు చేయడం మానుకో. కాంగ్రెస్ ఇచ్చిన హామిలు నెరవేర్చకుండా ఎం మొఖం పెట్టుకొని ఓట్లు అడుతున్నావు అని ప్రశ్నించారు.

## రైతుబంధు, రైతు రుణమాఫీ,ఎందుకు చేయడం లేదు రేవంత్ రెడ్డి చెప్పాలి

### - పాలమూరు పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి రామలింగం



**మక్తల్,మేజర్‌న్యూస్:** గొల్లపల్లి గ్రామంలో పర్యటనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన డిసెంబర్ 9 తారీకున రైతు రుణమాఫీ చేస్తాను అని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు అమలు చేయడం లేదు అని రైతుబంధు కూడా ఎకరాకు 15000 ఇస్తాను అని చెప్పి రైతులను నమ్మించి మోసం చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. అధికారం రాకన్నా ముందు ఈ రాష్ట్ర ప్రజలను ఈ రాష్ట్ర రైతులను మోసం చేసి అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఇప్పుడు రైతు రుణమాఫీ పై రోజుకు అబద్ధపు మాట చెప్పు ప్రజలను గాలికి వదిలేసి తన స్వలాభం కోసం పనిచేస్తున్నారని రైతుబంధు రైతు రుణమాఫీ పై పాలమూరు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని రామలింగం ప్రశ్నించారు. యువత కోసం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక జాబ్ క్యాలండర్ ద్వారా ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పుడు వాటిని కూడా మరచిపోయి మోసం చేస్తున్నారు అని అన్నారు అసలు ఈ పార్లమెంట్ లో పోటీ చేస్తున్న వంశీచంద్ర రెడ్డిది మన పార్లమెంట్ పరిధి అసలే కాదు కాబట్టి ప్రజలందరూ ఆలోచించి కాంగ్రెస్ పార్టీని ఓడించాలని ఆయన యువతకు రైతులకు మహిళలకు విజ్ఞప్తి చేశారు.

# పట్టా భూములపై నిరాధారమైన ఆరోపణలు సరికావు

- నిజానిజాలను తెలుసుకోవడానికి లైవ్ డిటెక్టర్ పరీక్షకు సిద్ధమా
- ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే అభిమన్యు రెడ్డి లక్ష్యం
- యువ నాయకుడు కార్యకర్తల కోసం పనిచేస్తాడు
- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ యువ నేత అభిమన్యు రెడ్డి ఫైర్
- మల్లురవిని ఓడించినట్లుగా..! తన పార్టీలో అలాంటి కుట్రలకు పాల్పడనని స్పష్టం



**బాలానగర్ మెజర్ న్యూస్ :** పట్టా భూములపై నిరాధారమైన ఆరోపణలు చేయడం సరి కాదని దిగజారుడు రాజకీయాలు చేయాల్సిన కర్మ తనకు పట్టలేదని.. ఈ యువ నాయకుడు నమ్ముకున్న కార్యకర్తల కోసం ప్రతినిత్యం పనిచేస్తాడని రాజకీయ కక్షలో భాగంగా తనను జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి టార్గెట్ చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ యువ నేత, దొండ్లపల్లి ఎంపిటీసీ సభ్యులు చించోడు అభిమన్యు రెడ్డి అన్నారు. గత 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, దళిత బిడ్డ డాక్టర్ మల్లురవిని ఓడ గోడితే ఎమ్మెల్యే టికెట్ వస్తదని అనిరుద్ రెడ్డి ఆశించారని ఆరోపించారు. కానీ అభిమన్యు రెడ్డి నమ్మిన కార్యకర్తల కోసం, పార్టీ కోసం పాటుపడతాడని స్పష్టం చేశారు. బాలానగర్ గ్రామపంచాయతీలో గల సర్వేనెంబర్ 118లో నిర్మించిన స్మశాన వాటికను గ్రామపంచాయతీ తీర్మానం మేరకే గ్రామపంచాయతీ వారు కూలగొట్టడం జరిగిందన్నారు. తిరిగి గ్రామపంచాయతీ వేరే దగ్గర భూమి చూపిస్తే గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నూతనంగా స్మశానవాటికను నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు. ఇలాంటి విషయాలపై ఎంతవరకైనా తాను రావడానికి సిద్ధంగా ఉన్నానని.. ప్రభుత్వం మీది వ్యవస్థలు మీవి కాబట్టి ఫోరెన్సిక్ ల్యాబ్ అయినా సరే లైవ్ డిటెక్టర్ అయినా సరే నిజ నిజాలు తెలుసుకునేందుకు నేను సిద్ధంగా ఉన్నానని, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సిద్ధమేనా అని ప్రశ్నించారు. మీకు పార్టీ పండింగ్ కావాలంటే తమకు చేతనయినంత సహాయం చేస్తామని పేర్కొన్నారు. అభిమన్యు రెడ్డి ప్రెస్ మీట్...అనంతరం బాలనగర్ వైస్ ఎంపీపీ వడ్ల వెంకటాచారి మాట్లాడుతూ.. బాలానగర్ లోని 118 సర్వే నెంబర్ గవర్నమెంట్ ల్యాండ్ కాదు.. కాలేజీ పట్టా భూమి అని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు 1956 లోపల ఆ భూమిని కలెక్టర్ పట్టా ఇప్పించడం జరిగిందన్నారు. వారాహి ఇన్ఫ్రా వెంచర్ యజమాని శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఏమ్మెల్యే లాగా అత్తమామ ఆస్తులపై పైకి రాలేదని, తాను మెట్టు మెట్టు ఎక్కుతు వస్తున్నామన్నారు. తన వెంచర్ పై ఎమ్మెల్యే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఇది తిరిగి రిపీట్ అవుతే పరువు నష్టం ధావ వేస్తామని స్పష్టం చేశారు. జడ్చర్ల ఎమ్మెల్యే ఇలా దిగజారుడు రాజకీయాలు చేయడం పద్ధతి కాదన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రణీల్ చంద్ర మాట్లాడుతూ... 1956లో గంగోజీ కుటుంబానికి అసైన్మెంట్ పట్టా ఇవ్వడం జరిగిందన్నారు. రికార్డు ఉన్నది కాబట్టి.. ఎన్ ఒ సి కి అప్లై చేసుకొని సేల్ డీడ్ ద్వారా అమ్మడం జరిగిందన్నారు. ఉన్నతధికారులను ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి వ్యవహారాలను ఎమ్మెల్యే మసి పూసి మారేడుకాయ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. నిబంధన ప్రకారం పట్టా భూమిలో 1.34 గుంటలు కావాలని ఇరిగేషన్ అధికారులు కోరితే తాము రెండు ఎకరాల 7 గుంటల భూమిని విడిచిపెట్టామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఒక అధికారిని టార్చర్ పెట్టారు కాబ్బటి నెంబర్ను బ్లాక్ లో పెట్టారన్నారు. అంతేకాకుండా అన్నీ శాఖల అధికారులను వేదిస్తున్నారని, ఆరోపణలు చేసే ముందు ఒకసారి ఆలోచించాలన్నారు. ఎంపీ ఎలక్షన్ కి ఫండ్ కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారులను ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎందుకు ఈ భూమిపై ఎమ్మెల్యే కక్ష కట్టారో తెలియాలని, పూర్తి వివరణ ఇవ్వకపోతే పదివేల మందితో సీఎం ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## రైస్ మిల్లుపై సివిల్ సప్లై, టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని ఏం /ఏస్ లక్ష్మీ వెంకట నరసింహ స్వామి పారా బాయిల్డ్ ఇండ స్ట్రీస్ పై శనివారం హైదరాబాద్ సివిల్ సప్లై, టాస్క్ ఫోర్స్ అధికారుల బృందం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల లో సీఎంఆర్ వడ్లకు సంబంధించి లెక్కలు పరిశీలించగా మిల్లులో 2,86,694 బస్తాలు తక్కువగా ఉన్నాయని నాగర్ కర్నూల్ డీఎస్ఓ స్వామి కుమార్ తెలిపారు, సుమారు రూ. 23.3 కోట్ల విలువ ఉంటుందని ఆయన వెల్లడించారు, మిల్లు యజమానిపై చర్యలు తీసుకుంటామని స్వామి కుమార్ పేర్కొన్నారు, తనిఖీలలో డిసిఎస్ఓ, డిఎం, మేనేజర్, డీటీలు తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నేతలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటే పార్టీకే నష్టం



**పెబ్బేర్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ను ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లిగంధం రాజశేఖర్, ధూపం సర్వేష్,గంధం రంజిత్ కుమార్ కొంతం దయాకర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరుగుతున్నవి ఇట్టి చేరికలను సమర్థిస్తూ కొంతమంది నాయకులు కండువాలు కప్పడం జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలల కాలం కాలేదు, అప్పుడే పెబ్బేరు మండలం నుండి కొంతమంది గోతి కాడి నక్కల్లా చాలామంది కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవాలని చూస్తున్నారు. వారికి కండువాలు కప్పడం వల్ల కాంగ్రెస్ పార్టీకి నష్టమే గాని ఎటువంటి ఉపయోగం లేదని ఎందుకంటే గత పది సంవత్సరాల నుండి ప్రతిపక్షంలో ఉండి వారి నుండి ఎన్నో కేసులు, కష్టాలు, అవమానాలు, భరించడం జరిగింది. అలాంటి వారికి మళ్లీ ఇప్పుడు నియోజకవర్గంలోని కొంతమంది ముఖ్యనాయకులు అదే బిఆర్ఎస్ పార్టీ వాళ్లను కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతించడం పట్ల వారి ఆంతర్యం ఏందో అర్థం కావడం లేదు.? ప్రతి చిన్న విషయానికి కేసులు పెట్టి కోర్టులచుట్టూ తిప్పిన ఈ బిఆర్ఎస్ దొంగలను మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి చేసుకుంటే వారి నుండి కనీసం మనకు ఎటువంటి ఉపయోగం కూడా ఉండదని, అలాంటి వారిని చేర్చుకున్న వారిని ఎంతటి వారైనా సహించేదిలేదని అతను మాట్లాడడం జరిగింది. శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న మాట్లాడుతూ శ్రీరంగాపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్న సమయంలో కొద్దిమందిమి మాత్రమే కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకుని కాంగ్రెస్ పార్టీ కోసం కాంగ్రెస్ అధికారంలోకి రావడం కోసం పని చేయడం జరిగింది. అలాంటి శ్రీ రంగాపూర్ మండలంలో పనిచేసినటువంటి కార్యకర్తలకు నాయకులకు తెలియకుండా, కొంతమంది నాయకులు స్వార్థం కోసం బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కండువాలు కప్పడం దేనికి సాంకేతమో అర్థం కావడం లేదు.? వారు లేకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రాలేదా..? 64 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకోలేదా.?? ఆ 64 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకున్నట్టే ఇప్పుడు కూడ 14 మంది ఎంపీలను గెలిపించుకోలేమా అని అన్నారు. కొందరికి వారి వల్ల ఏమి స్వార్థం ఉందో...,తెలియదు కానీ వారికి కండువాలు కప్పడం మాత్రం కాంగ్రెస్ పార్టీకి పని చేసినటువంటి కార్యకర్తలకు చాలా నిరుత్సాహానిస్తున్నది. కావున వనపర్తి నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి చేర్చుకునే వారికి ఒకటే విషయం చెబుతున్నాం. నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి కానీ, నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కానీ... ఎవరికైనా కండువాలు కప్పాలి, అనె ఆలోచన వస్తే ఇద్దరూ కలిసి ఒక చోట కూర్చొని మాట్లాడుకుని పార్టీ కష్ట కాలంలో పనిచేసినటువంటి కార్యకర్తల సలహాలు తీసుకొని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పవలసిందిగా కోరుచున్నాము. లేనిచో పది సంవత్సరాలు ప్రతిపక్షం లో ఉండి, ఎన్నో కేసుల పాలైన మేము ఎంతవరకైనా వెళతాం. కేసులు మాకు కొత్త ఏం కాదు...ఆ కేసులలో భాగంగా జైలుకు వెళ్లడానికైనా సిద్ధంగా ఉన్నామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో... జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు గంధం రాజశేఖర్,జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు గంధం రంజిత్ కుమార్, పెబ్బేరు పట్టణ ఎస్సీ సెల్ కార్యదర్శి దూపం సర్వేష్,పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు కొంతం దయాకర్ రెడ్డి, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, శ్రీరంగాపూర్ మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, పెబ్బేరు మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి డి వెంకటేష్, మాలపల్లె మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, పెబ్బేరు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి గౌడ్,ఎద్దుల సతీష్, జె రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘూవ్ -ఏక్ గంటె



**కృష్ణ మేజర్‌న్యూస్:** పార్లమెంటు ఎన్నికల్ల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి గెలుపు కోసం శనివారం కృష్ణ మండలంలోని హర్ ఘూవ్ ఏక్ గంటె కార్యక్రమంలో ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మండల ఎన్నికల ఇన్చార్జి కొత్తకోట సిద్ధార్థ్ రెడ్డి పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే దిశగా పలుఅంశాలను ముఖ్య సీనియర్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి చర్చించారు. ఆనంతర ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గత 10 ఎండ్ల కాలంలో రాష్ట్రం అభివృద్ధికి ఆమడ దూరం ఉందని, దేశ,రాష్ట్ర అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవు తుందని తెలిపారు. పాలమూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు కష్ట పడి పని చేయాలన్ని తెలిపారు. పలువురు వివిధ పార్టీల నుండి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నిక ల ఇన్చార్జి కొత్తకోట సిద్ధార్థ్ రెడ్డి, మండల అధ్యక్షులు రాజప్ప గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పల్లె సురేష్, మహదేవ్, మాగనూర్ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్, రవీందర్, నాగప్ప, ఆంజనేయులు, భీంసి, వీరేంద్ర పాటిల్, విజయప్ప గౌడ, మహేష్, రాకేష్, సినియార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం




**జడ్చర్ల మేజర్‌న్యూస్:** జడ్చర్ల పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం కమాన్ దగ్గర వాసవి క్లబ్ జడ్చర్ల వారి అద్వర్యంలో శనివారం చలివేంద్రం ప్రారం భించారు. పట్టణానికి వివిధ అవసరాల మీద వచ్చే ప్రజలను దృష్టిలో ఉంచుకుని, వారి దాహార్థి తీర్చడం లక్ష్యంగా చలివేంద్రం ఏర్పాటు చేసినట్టు దాత, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ మేడిశెట్టి రామకృష్ణ తెలిపారు. మంచన గణేష్ సహకారంతో తాను ఈ చలివేంద్రం ప్రారంభించినట్టు తెలిపారు. ఈ కారక్రమంలో వాసవి క్లబ్ జడ్చర్ల అధ్యక్షులు లగిశెట్టి చంద్రశేఖర్, నాయకులు దాచేపల్లి చంద్రయ్య, మంచన గణేష్, కండె కృష్ణ, కొండూరి వెంకటేష్, ఆలంపల్లి ప్రదీప్, పెరుమాళ్ళ రాఘవేందర్, గోటూరి వెంకటేష్, కల్వల రాఘవేందర్, స్థానికులు బుజ్జన్న (కృష్ణమోహన్), డిజైనర్ కరుణాకర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## నేడు జిల్లాకు మందకృష్ణ మాదిగ



**జడ్చర్ల మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నేడు నిర్వహిస్తున్న మాదిగ, ఉపకులాల పార్లమెంట్ స్థాయి సదస్సు కు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరు అవుతున్నారని ఎమ్మార్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి బచ్చళ్ళ వినోద్ మాదిగ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించడానికి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం పద్మావతి కాలనీ నీలి భవన్ ఫంక్షన్ హాల్ నందు ఉదయం:10:00 గంటలకు ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని ఎమ్మార్పిఎస్,ఎమ్మెస్పీ, ఎమ్మెస్సెఫ్,వీహెచ్పిఎస్ ఇతర అనుబంధ సంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## 23న కవి సమ్మేళనం

**పాలమూరు మేజర్‌న్యూస్:** ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 23న తెలంగాణ సాహితి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించబడునని ఆ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ ఖాజామైనద్దీన్ కొప్పోలు యాదయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రం మెట్టుగడ్డ లుంబిని పాఠశాలలో మంగళవారం సాయంత్రం కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణ సాహితి రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్ధన అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథి, వక్తగా పాలమూరు యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నాగం కుమారస్వామి, ఆత్మీయ అతిథిగా కే.లక్ష్మణ్ గౌడ్, కే పద్మావతి, అబ్దుల్ ఖాదర్ ప్రముఖులు పాల్గొంటారని, కవయిత్రులు కవులు కవితా హృదయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయం వంతం చేయాలని కోరారు.

# ఇప్పుడు జరగనున్న ఎంపీ ఎన్నికలు మనకు ఫైనల్ మ్యాచ్ లాంటివి

## - బీజేపీకి, బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే చెత్తబుట్టలో వేసినట్లే - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**రేవల్లి మేజర్‌న్యూస్:** రాబోయే ఎంపీ ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ కు ఓటు వేస్తే చెత్త బుట్టలలో వేసినట్లేనని శ్రీరాముడు మనందరికీ దేవుడు బిజెపి పార్టీ వారికే మాత్రమే కాదని వనపర్తి జిల్లా ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. శనివారం రేవల్లి మండలంలోని చెన్నారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన రేవల్లి గోపాల్పేట రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మేఘారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అన్ని గ్రామాల మండల నాయకులు కార్యకర్తలతో మాట్లాడారు, చాలా సమయం ఉండి వారు అడిగిన అన్నింటికీ సమాధానం చెప్పి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొర్రెల పంపిణీ పథకం మోసపూరితమైనదని ఎవరికైనా ఇంకా డబ్బులు రావాల్సి ఉంటే రెండు మూడు రోజులలో ఇప్పిస్తానని అన్నారు. తొందరలోనే రైతుబంధు అందరికీ జమ చేస్తామని, అదేవిధంగా పెన్షన్ 4000 అందిస్తామని మహిళా సంఘాలకు 2500 కోట్ల రూపాయలు 3 500 ఇండ్లు అన్ని పథకాలు ప్రజలందరికీ అందే విధంగా చర్యలు చేపడతామని వారికి తెలిపారు. అదే విధంగా చనిపోయిన వారికి అందజేసే ఆర్థిక సహాయం ఎట్టి పరిస్థితుల్లోనే ఆపమని కొంతమంది ఆపమని చెప్పినప్పటికీ పట్టించుకోలేదని ప్రజలకు తెలిపారు. గత పాలకులు రాష్ట్రాన్ని ఎనిమిది లక్షల కోట్ల అప్పు ఊబిలోకి తోసారని అన్ని గ్రామాలలో కమ్యూనిటీ హాల్స్ సగంలో(అరకొరగా కట్టి) వదిలేసారని మండలం మొత్తానికి 25 డబల్ బెడ్ రూమ్ లు మాత్రమే ఇచ్చారని, వాటన్నింటిపై ప్రజలను దోచుకుని తిన్నవారితో వాటిని కక్కిస్తామని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ బహుజనుల ఆత్మవిశ్వాసం పై దెబ్బకొట్టి నేడు దొరల గడులలో దూరాడని, అతనికి సరైన సమాధానం చెప్పాలని ప్రజలకు సూచించారు. బిజెపి పార్టీ అక్షింతల పార్టీ అని రాముడు అందరికీ దేవుడని వారు కొత్త రాముడిని తెచ్చినట్లు అతి చేస్తున్నారని అన్నారు. ఈ సభలో ఎంఎల్ఏ మేఘ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ వారికి సవాల్ చేశారు,గతంలో డబల్ బెడ్రూమ్ ఇండ్లు వచ్చిన వారు బి ఆర్ ఎస్ ఓటు వేయాలని,ఇందిరమ్మ ఇళ్లు వచ్చిన వారు కాంగ్రెస్ కు ఓటు వేయాలని సూచించారు, ఈ సవాల్ కు బి ఆర్ ఎస్ సిద్ధమా అని అడిగారు.రాబోయే రోజులలో నిజాయితీగా పార్టీ కోసం కష్టపడిన వారికే సర్పంచ్ ఎంపీటీసీ ఎంపీపీ పదవులు దక్కుతాయని, పోయిన అసెంబ్లీ ఎన్నికలలో నన్ను గెలిపించి సెమీఫైనల్ గెలిచామని ,వచ్చే ఎన్నికలు ఫైనల్ మ్యాచ్ లాంటివని ప్రజలందరూ మల్లు రవిని 40 వేల భారీ మెజార్టీ అందించాలని వారిని కోరారు. అద్భుతంగా కార్యక్రమం ఏర్పాటుచేసిన చెన్నారం గ్రామస్తులను అభినందించారు. ఈ సమావేశంలో మాట్లాడిన మహిళలను యువకులను నాయకులను అభినందించారు. గొల్లపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి మేఘ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం అన్ని గ్రామాల నాయకులు మాట్లాడి వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీల రెడ్డి, రేవల్లి మండల అధ్యక్షుడు వాడల పర్వతాలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పర్వతాలు, యాదవ్ గోపాల్ పేట్ టౌన్ అధ్యక్షుడు శివన్న, ఆర్టిఐ చైర్మన్, సుల్తాన్ వివిధ స్థాయిలలో గల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చెన్నారం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రగతిలో సీనియర్ సిటిజన్లది కీలకపాత్ర - స్వీప్ నోడల్ అధికారి శ్రీధర్




**పాలమూరు మేజర్ న్యూస్ :** దేశ ప్రగతిలో సీనియర్ సిటిజన్లది కీలకపాత్ర అని స్వీప్(సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ ఎలెక్ట్రోల్ పాటిసిపికేషన్) నోడల్ ఆఫీసర్ శ్రీధర్ సుమన్ అన్నారు.స్థానిక సీనియర్ సిటిజన్ ఫోరం కార్యాలయంలో శనివారం జరిగిన ఓటు విలువ, అవగాహన, వంద శాతం ఓటింగ్ పై జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.85 సంవత్సరాల వయసు పైబడిన వృద్ధులకు ఇంటివద్దనే 'హెూం ఓటింగ్' సౌకర్యం ప్రభుత్వం కల్పించిందన్నారు.నడవలేని వృద్ధులకు వీల్ చైర్,ర్యాంప్ తదితర సౌకర్యాలు కల్పించామన్నారు. ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు అని,సీనియర్ సిటిజన్ల మాటకు ఎంతో విలువ ఉందని,వారు చెపితే యువత తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ముందుకు వస్తారని, ఆ బాధ్యత సీనియర్ సిటిజన్ ఫోరం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.జిల్లా సంక్షేమ అధికారి జరీనా బేగం మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటిన ప్రతి పౌరుడు/పౌరురాలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని,అందుకు వెంటనే ఓటరు లిస్టులో తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ అనీల్, నోడల్ అధికారి వెంకటేశం,ఫోరం అధ్యక్షుడు జగపతిరావు,ప్రధాన కార్యదర్శి నస్కంటి నాగభూషణం, రాజసింహుడు, బాలకృష్ణ, సురేష్ బాబు, అక్కినేని నారాయణరావు,పొద్దుటూరి ఎల్లారెడ్డి, సూర్యనారాయణ, వృద్ధుల హెల్ప్ లైన్ 14567 క్షేత్ర స్థాయి అధికారి నాగరాజు,సూపరింటెండెంట్ అరుంధతి పాల్గొన్నారు.

# ఆరోగ్యం పై మహిళలకు అవగాహన అవసరం

## - జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవీందర్ - జడ్చర్లలో కాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు విజయవంతం



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** మహిళలకు తమ ఆరోగ్యం పట్ల అవగాహన ఎంతో అవసరమని జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రవీందర్ అన్నారు. జిల్లా విద్యాశాఖ మహబూబ్నగర్ ఆధ్వర్యంలో జడ్చర్లలోని సత్యసాయి మందిరంలో శనివారం నిర్వహించిన క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు విజయవంతం అయింది. పిల్లలమర్రి జిల్లా సైన్స్ ఫోరం, సత్య సాయి సేవ సమితి జడ్చర్ల సహకారంతో ఎం ఎన్ జె హాస్పిటల్ హైదరాబాద్ వైద్యులచే నిర్వహించిన 2వ జిల్లా క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులో 200 మంది మహిళా ఉపాధ్యాయినులకు ఈ క్యాంపులో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈఓ ఎ.రవీందర్ మాట్లాడుతూ జిల్లాలోని మహిళా ఉపాధ్యాయులందరికీ ఈ పరీక్షలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని, దీనిని మహిళా ఉపాధ్యాయు లందరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ బాలు యాదవ్ బైకాని, ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, ఎం ఈ ఓ మంజులా దేవి ఎం ఎన్ జె హాస్పిటల్ వైద్యులు పల్లవి, సత్యసాయి సేవాసమితి సభ్యులు, పిల్లలమర్రి సైన్స్ ఫోరమ్ సభ్యులు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గురుకులాలలో సీట్లు సాధించిన 55 మంది విద్యార్థులు



**పానగల్ (మేజర్‌న్యూస్):** మండల పరిధిలోని గ్రామాలలోని పలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు చెందిన 55 మంది విద్యార్థులు గురుకుల పాఠశాలలో సీట్లు సాధించినట్లు మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ తెలిపారు. శనివారం ఆయన మండల పరిధిలోని వెంగళయి పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురుకుల సీట్లు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. 28 మంది బాలురు 27 మంది బాలికలు గురుకుల సీట్లు సాధించాలని పాఠశాల ఉపాధ్యాయుల కృషితోనే విద్యార్థులు సీట్లు సాధించినట్లు ఆయన తెలిపారు, గురుకుల సీట్లు సాధించిన ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయ బృందాన్ని ఆయన అభినందించారు, కార్యక్రమంలో వెంగళాయి పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏనుముల వెంకటేష్ యాదవ్, ఐఈడి సంతోష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## లక్ష 50 వేల మెజార్టీతో అల్లంపూర్ గెలుస్తుంది



**వడ్డేపల్లి మేజర్ న్యూస్.** మండల పరిధిలోని జులేకల్ వెంకట్రాంనగర్ గ్రామాలలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి గడపగడపకు వెల్లి ప్రచారంలో బిజెపికి ఓటు వేసి వేయించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ. ప్రజలు మాత్రం బిజెపికి ఓటు వేస్తామని చెబుతున్నారు. ధర్మం కోసం దేశ రక్షణ కోసం మళ్లీ మూడోసారి ముచ్చటగా నరేంద్ర మోడీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈసారి అల్లంపూర్లో 1,50,000 మెజార్టీ వస్తుందని నరసింహులు ధీమా వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో మెర్చ అధ్యక్షులు వెంకట్రాముడు బి ఎల్ ఎ టు అశోక్ బూతు అధ్యక్షుడు భాస్కర్ జిల్లా బీజేపీ మెర్చ ఉపాధ్యక్షులు రాజు గౌడ్ బూతు అధ్యక్షుడు రంగస్వామి బిఎల్ఎ టు ప్రధాన కార్యదర్శి అంజి బూతు ఇంచార్జి అయ్యరాజు రాఘవేంద్ర శీను బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నియోజకవర్గ యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం

**అచ్చంపేట మేజర్ న్యూస్:** నేడు ఆదివారం అచ్చంపేట నియోజకవర్గం యువజన కాంగ్రెస్ కార్యకర్తల సమీక్ష సమావేశం అచ్చంపేట పట్టణ సమీపంలోని పలకపల్లి శివాలయం, పోలిశెట్టిపల్లి గేటు సమీపంలో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు యూత్ కాంగ్రెస్ అచ్చంపేట మండల అధ్యక్షుడు నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరుకానున్నారని, నియోజకవర్గంలోని యువజన కాంగ్రెస్ నాయకులు ప్రతి బూత్ నుండి పదిమంది యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంగ్లిష్ ఎంపవరింగ్ స్కిట్స్




**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్థానిక మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నందు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. షేక్ కలందర్ బాషా అధ్యక్షతన, ఇంగ్లిష్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యములో సర్టిఫికెట్ కోర్స్ "ఇంగ్లిష్ ఎంపవరింగ్ స్కిట్స్" అనే అంశంపై ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని రంగాలలో రాణించాలంటే ఆంగ్లంపై ఎంతైనా పట్టు కలిగి ఉండాలని విద్యార్థులు సూచించారు. అలాగే ఇంగ్లిష్ డిపార్టిమెంట్ విభాగ అధిపతి పి. కృష్ణమూర్తి మాట్లాడుతూ ఈ రోజు ఇంగ్లిష్ నేర్చుకోవడానికి అనేక రకమైన ప్లాట్ఫార్మ్ విదార్థులకు, జిజ్ఞాస పరులకు అందుబాటులో ఉన్నాయన్నారు. కాకపోతే విద్యార్థులు క్రమశిక్షణతో పట్టుదలతో నిత్యము సాధన చేస్తే ఆంగ్లముపై అపారమైన పట్టును అవలీలగా సాధించవచ్చని తెలియజేశారు. ఈ కోర్సులో పాల్గొన్న విద్యార్థులకు కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆంగ్ల అధ్యాపకులు రాములు, మల్లికార్జున్, కుమారస్వామి, సత్యన్న, లలిత, డి. రాముడు, గణితశాస్త్ర విభాగ అధిపతి సత్యన్న, తెలుగు విభాగ అధిపతి నాగభుషణం తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిపై యువనేత అభిమన్యు రెడ్డి ఫైర్

## - మల్లురవిని ఓడించినట్లుగా.. తన పార్టీలో అలాంటి కుట్రలకు పాల్పడనని స్పష్టం





**రాజాపూర్, మేజర్ న్యూస్:** దిగజారుడు రాజకీయాలు చేయాల్సిన ఖర్మ తనకు పట్టలేదని.. యువ నాయకుడు యువ నాయకుడు అంటున్నారు కదా.. ఈ యువ నాయకుడు నమ్ముకున్న కార్యకర్తల కోసం ప్రతినిత్యం పనిచేస్తాడని.. రాజకీయ కక్షలో భాగంగా తనను జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి టార్గెట్ చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ యువ నేత, దొండ్లపల్లి ఎంపీటీసీ సభ్యులు చించోడు అభిమన్యు రెడ్డి అన్నారు. శనివారం రాజాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..గత 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, దళిత బిడ్డ డాక్టర్ మల్లురవిని ఓడగొడితే ఎమ్మెల్యే టికెట్ వస్తదని అనిరుద్ రెడ్డి ఆశించారని ఆరోపించారు. ఈ యువ నాయకుడు నమ్మిన కార్యకర్తల కోసం, పార్టీ కోసం పాటుపడతాడని స్పష్టం చేశారు. బాలానగర్ గ్రామపంచాయతీలో గల సర్వేనెంబర్ 118లో నిర్మించిన స్మశాన వాటికను గ్రామపంచాయతీ తీర్మానం మేరకే గ్రామపంచాయతీ కూలగొట్టడం జరిగిందన్నారు. ఇలాంటి విషయాలపై ఎంతవరకైనా తాను రావడానికి సిద్ధంగా ఉన్నానని.. ప్రభుత్వం మీది వ్యవస్థలు మీవి కాబట్టి ఫోరెన్సిక్ ల్యాబ్ అయినా సరే లైవ్ డిటెక్టర్ అయినా సరే నిజ నిజాలు తెలుసుకునేందుకు నేను సిద్ధంగా ఉన్నానని, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సిద్ధమేనా అని ప్రశ్నించారు. మీకు పార్టీ పండింగ్ కావాలంటే తమకు చేతనయినంత చేస్తామని పేర్కొన్నారు. అనంతరం బాలానగర్ వైస్ ఎంపీపీ వద్ద వెంకటాచారి మాట్లాడుతూ.. బాలానగర్ లోని 118 సర్వే నెంబర్ గవర్నమెంట్ ల్యాండ్ కాదు.. కాలేజీ పట్టా భూమి అని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు 1956 లోపల ఆ భూమిని కలెక్టర్ పట్టా ఇప్పించడం జరిగిందన్నారు. వారాహి ఇన్ఫ్రా వెంచర్ యజమాని శేఖర్ రెడ్డి మాట్లాడుతూ..ఎమ్మెల్యే లాగా అత్తమామ ఆస్తులపై పైకి రాలేదని, తాను మెట్టు మెట్టు ఎక్కుతూ వస్తున్నామన్నారు. తన వెంచర్ పై ఎమ్మెల్యే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఇది తిరిగి రిపీట్ అవుతే పరువు నష్టం ధావ వేస్తామని స్పష్టం చేశారు. జడ్చర్ల ఎమ్మెల్యే ఇలా దిగజారుడు రాజకీయాలు చేయడం పద్ధతి కాదన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రణీల్ చంద్ర మాట్లాడుతూ... 1956లో గంగోజీ కుటుంబానికి అసైన్మెంట్ పట్టా ఇవ్వడం జరిగిందన్నారు. రికార్డు ఉన్నది కాబట్టి.. ఎన్ ఒ సి కి అప్లై చేసుకొని సేల్ డీడ్ ద్వారా అమ్మడం జరిగిందన్నారు. ఉన్నతధికారులను ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి తప్పు పడుతున్నారని ఆరోపించారు. ఇలాంటి వ్యవహారాలను ఎమ్మెల్యే మసి పూసి మారేడుకాయ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. పట్టా భూమిలో 1.34 గుంటలు కావాలని ఇరిగేషన్ అధికారులు అంటే తాము రెండు ఎకరాల 7 గుంటల భూమిని విడిచిపెట్టామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఒక అధికారిని టార్చెర్ పెట్టారు కాబ్బటి నెంబర్ను బ్లాక్ లో పెట్టారన్నారు. అంతేకాకుండా అన్నీ శాఖల అధికారులను వేదిస్తున్నారని, ఆరోపణలు చేసే ముందు ఒకసారి ఆలోచించాలన్నారు. ఎంపీ ఎలక్షన్ కి ఫండ్ కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారులను ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎందుకు ఈ భూమిపై ఎమ్మెల్యే కక్ష కట్టారో తెలియాలని, పూర్తి వివరణ ఇవ్వకపోతే పదివేల మందితో సీఎం ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. మీడియా సమావేశంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## వ్యవసాయ మార్కెట్లో తడిచిన ధాన్యం - లబోదిబోమంటున్న రైతులు





**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి మండల పరిధిలోని చిట్యాల గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి వరి ధాన్యం తడిసి ముద్దయింది. కష్టపడి పండించిన యాసంగి వరి ధాన్యాన్ని రైతులు అమ్ముకోవడానికి మార్కెట్ యార్డుకు తరలించారు. జిల్లా రైతు సంఘం కార్యదర్శి పరమేశ్వరాచారి ఆధ్వర్యంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ సందర్శించారు. పరమేశ్వర చారి మాట్లాడుతూ... నిన్న సాయంత్రం కురిసిన అకాల వర్షానికి వనపర్తి వ్యవసాయ మార్కెట్లో చాలామంది రైతుల వరి ధాన్యం తడిసిపోయింది. కోట్ల రూపాయలు వెచ్చించి వనపర్తి వ్యవసాయ మార్కెట్ ను నిర్మించడం జరిగిందపి. కానీ ఏ మాత్రం వర్షం వచ్చినా నీళ్లు వెళ్లడానికి సరైన కాలువలు లేక సీసీ బెడ్ లేక రైతులు మార్కెట్ కు తీసుకువచ్చే వరి ధాన్యం చిన్నపాటి వర్షానికి తడిసి ముద్దయింది. రైతులు సుమారు 5 నెలలు కష్టపడి పండించిన పంటలు నీటి పాలయ్యే పరిస్థితి వనపర్తి వ్యవసాయ మార్కెట్లో ఉందని, అధికారులు రాజకీయ నాయకులు మాది రైతు ప్రభుత్వం అని పెద్దపెద్ద ప్రగల్భాలు చెప్పే వరకే కానీ రైతులకు జరిగే నష్టాన్ని ఎవరు పట్టించుకోవడం లేదని, కాంట్రాక్టర్లు చేసిన పని కనీసం నీరు ఎక్కడ వెళ్తుంది మధ్యలో చిన్న చిన్న కాలువలు ఏర్పాటు చేయాలని అవగాహన లేని కాంట్రాక్టర్ల నిర్లక్ష్యానికి రైతులు బలైపోతున్నారని అన్నారు. చిన్నపాటి వర్షానికి ఈ విధంగా ఉంటే అధిక వర్షాలు వస్తే ఏ విధంగా ఉంటుందో అధికారులు ఒకసారి ఆలోచించాలని, ఇప్పటికైనా రాజకీయ నాయకులు అధికారులు వ్యవసాయ మార్కెట్ పై దృష్టి సారించి రైతులకు నష్టం కలగకుండా చూడాలన్నారు. అదే విధంగా వ్యవసాయ మార్కెట్ వారు రైతులకు సరైన కవర్లు ఇవ్వాలని , కవర్లు ఇవ్వాలంటే రైతులు ఆధార్ కార్డు జిరాక్స్ ఇవ్వాలనేది రైతులకు అవగాహన కల్పించి రైతులకు కవర్లు ఇవాలని మార్కెట్లో నిర్మాణంలో జరిగిన లోపాలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి వచ్చే ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి లారీల నిర్లక్ష్యం లేకుండా మిల్లులకు పంపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు చిట్యాల చిన్న రాయుడు, తాటిపర్తి తిరుపతయ్య ,రమేష్ ,లక్ష్మి, ఎర్రన్న, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కి ఓటు వేస్తే మోటార్లకు మీటర్లు బిగించడం ఖాయం

### - ఎంపీ అభ్యర్థి మన్యం శ్రీనివాస్ రెడ్డి

### - మా జిల్లాలో నాయకత్వం వహించడానికి మీరు ఎవరయ్యా - మాజీ ఎమ్మెల్యే చిట్టెం



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో శనివారం రోజు మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన తన మరియు మండల పార్టీ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ సన్నహక సమావేశం నిర్వహించడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే చిట్టెం మాట్లాడుతూ మఖ్తల్ నియోజకవర్గంలోని సంఘం బండ గ్రామ ప్రజలు ఒకటే బ్రతకాల మిగతా గ్రామాల ప్రజలు బతక రాదా అని చిట్టెం అన్నారు. 420 హామీల్లో అమలయింది ఎన్ని పథకాలు ఒకసారి ప్రజలు గమనించాలి అని అన్నారు. మహిళా తల్లులకు ఫ్రీ బస్సును ప్రకటించే కొట్లాట పెట్టించారు నేను కష్టపడి 26 కోట్ల వర్కులు సాంక్షన్ చేపించి ఉంచితే వారి ప్రభుత్వం ఏర్పడిన వెంబడే మేము తెచ్చాము అని సంఘం బండ ప్రజలకు మేమే న్యాయం చేశాను అని సంకలు ఎగిరేస్తున్నారు. మా నీళ్లను కొడంగల్ కి తీసుకపోవడానికి మీకు ఏమి హక్కులు ఉన్నాయని చిట్టెను రామ్మోహన్ రెడ్డి అన్నారు. అధికారం కోసం పాకలాడిన కుటుంబం మాది కాదు ప్రజలు మమ్మల్ని ఓడించినా సరే ప్రజల్లోనే కలిసి తిరుగుతాము అని అన్నారు. వరి పంటలకు ఇచ్చే బోనస్ ఎక్కడ పాయే ఉచితమన్న విద్యుత్ ఎక్కడికి పాయే తెలంగాణ ప్రజలను మోసం చేసి అలవికాని హామీలను ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ వాళ్లకు ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో ఓటు ను అడిగే హక్కు లేదు అని అన్నారు. బిఆర్ఎస్‌పార్టీ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు నెలలకే ఫోన్లే ఎత్తలేని నాయకులు ప్రజల సమస్యలు ఎలా తీరుస్తారని అన్నారు అత్తలకు 4000 కోడళ్ళకు 2500 రూపాయలు ఇస్తానని మోసం చేసిన ప్రభుత్వానికి ఆడపడుచుల శాపం తాగుతుందని మన్యం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మళ్లీ హస్తం గుర్తుకు ఓటు వేస్తే మోటార్లకు మీటర్లు బిగిస్తారని తెలిపారు. తెలంగాణ వాణిని వినిపించాలంటే తప్పకుండా బి.ఆర్ ఎస్ గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది బిజెపి కాంగ్రెస్లకు ఓటేస్తే మన తెలంగాణ మొత్తం ఎడారిగా మారుతుంది అని ఎంపీ అభ్యర్థి మన్యం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజులసి రెడ్డి, రాజా వర్ధన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మణ్, ఎంపీపీ జయరాముల శెట్టి, మండల పార్టీ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, దండు అయ్యన్న, తదితర భీ ఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



కృష్ణ మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణ పేట జిల్లా కృష్ణ మండల కేంద్రానికి బిజెపి అభ్యర్థి డీకే అరుణ ఈనెల 24 న రానున్నట్లు జాతీయ నాయకులు అమర్ కుమార్ దీక్షిత్, జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, మండల అధ్యక్షులు శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన బిజెపి ముఖ్య నాయకులతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు అరుణమ్మ బుధవారం ఉదయం 9 గంటలకు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని మెయిన్ బజార్ లో నిర్వహించే ఎన్నికల ప్రచార కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపితోనే దేశ అభివృద్ధి సాధ్యమని ప్రతి కార్యకర్త అరుణమ్మ గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నల్లే నర్సప్ప, మజ్జిగ సురేష్, నారాయణ బట్, డీకే కిష్టప్ప, మహిళా మోర్చా లక్ష్మి, శక్తి సింగ్, రాఘవేంద్ర, ఎంకప్ప గౌడ, హనుమంత్రాయ, శంకరప్ప, బాలరాజ్, తిప్పన్న, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో 25.32 లీటర్ల లిక్కర్, 12,400/- రూపాయల విలువగల లిక్కర్ పట్టివేత



నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్: పార్లమెంట్ ఎన్నికలకోడ్ అమల్లో ఉన్నందున నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చిన్న జెట్రం గ్రామానికి చెందిన కంచే వెంకటేష్ నారాయణపేట నుండి అక్రమంగా మద్యం తీసుకెళ్తుంటే టాస్కోర్స్ పోలీసులు 9.72. లీటర్లు, 8500/- రూపాయల లిక్కర్ పట్టుకోవడం జరిగింది. అలాగే నారాయణపేట టౌన్ సుభాష్ రోడ్ కాలనీకి చెందిన సురేష్ గౌడ్ అనే వ్యక్తి అక్రమంగా మద్యం తీసుకు వెళ్తుంటే టాస్క్ ఫోర్స్ పోలీసులు 15.6 లీటర్ల లిక్కర్, వాటి విలువ 3900/- రూపాయలు ఉంటుందని అట్టి లిక్కర్ను నారాయణపేట శివారులు పట్టుకుని పోలీస్ స్టేషన్లో ఉపయోగించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అక్రమంగా మద్యం రవాణా చేస్తున్న కంచే వెంకటేష్ సురేష్ గౌడ్‌లపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం నగదు ఇతర విలువైన వస్తువులు రవాణా చేయరాదని ఒకవేళ చేస్తే వాటికి సంబంధించిన తగు పత్రాలు కలిగి ఉండాలని లేనియెడల వాటిని సీజ్ చేసి గ్రివియస్ కమిటీకి పంపించడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## వృద్ధులకు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సంచార వైద్య సేవలు



నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నాగర్కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో లింగా సానిపల్లి గ్రామంలోని వృద్ధులకు సంచార వైద్య సేవలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా సెక్రటరీ రమేష్ రెడ్డి మాట్లాడుతూ లింగాసాని పల్లి గ్రామంలోని వృద్ధులకు నేడు వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని, ఈ క్యాంపులో 60 ఏళ్లకు పైబడిన 54 మంది వృద్ధులకు వైద్య సేవలు అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వృద్ధులందరికి మధుమేహం బిపి. పరీక్షలు నిర్వహించడం జరిగిందనీ తెలిపారు యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్ మట్లాడుతూ గ్రామంలోని 54 మంది వృద్ధులకు హైపర్ టెన్షన్, డయాబెటిక్ మందులు మరియు మల్టీవిటమిన్, కాల్షియం టానికులు, కంటి చుక్కల మందులు అందించడంతో పాటు ఆరోగ్యపరంగా తీసుకోవలసిన పలు జాగ్రత్తలను వారికి తెలియజేశామన్నారు. ఈ క్యాంపులో జిల్లా యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్, వైద్య సిబ్బంది పద్మ, యాదమ్మ, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రతి డ్రైవర్, కండక్టర్ లక్షా లక్ష్యంగా కృషి చేయాలి - డిపో మేనేజర్ టి.దేవరాజ్



నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్: టిఎస్ఆర్టిసి ఎండి సజ్జనార్ పిలుపుమేరకు శనివారం నాగర్‌కర్నూల్ డిపోమేనేజర్ లక్షే లక్ష్యం జెండాను ఆవిష్కరించడం జరిగినది ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ డిపో ఆదాయాన్ని రోజుకు అదనంగా లక్ష రూపాయలు తీసుకురావాలని డ్యూటీ చేసే కండక్టర్లు డ్రైవరు ప్రతి స్టేజి దగ్గర బస్సు ఆపి ప్రయాణికులను తీసుకోవాలి రెండు నిమిషాలు బస్సు ఆపిసింగల్‌కు 5 లేదా 6 ప్రయాణికులను అదనంగా ఎక్కించుకొనవలెనని మనమందరం కలిసికట్టుగా పని చేస్తే సాధ్యం కానిది ఏది లేదని ఈ చాలెంజ్ కార్యక్రమం వచ్చే ఏడాది ఉగాది పండుగ వరకు ఉంటుందని కావున డ్యూటీ చేసే ప్రతి కండక్టర్ డ్రైవర్ ఛాలెంజ్ గా తీసుకొని ప్రతి సర్వీస్ కు రోజుకు అదనంగా రూ.1500/- చొప్పున డిపో ఆదాయం లక్ష రూపాయలు అదనంగా తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంఎఫ్ భాస్కర్, టి.ఐ.(త్రిలు డి.ఎస్.చారి, ఎస్‌బి రెడ్డి ఏడీసీలు జె.శ్రీనివాసులు యాదయ్య, జలీల్, ఏ.జె ప్రకాష్, వి ఎస్ నారాయణ, కె శ్రీనివాసులు టి శ్రీనివాసులు డిఎస్ నారాయణ ,శ్యాంసుందర్ రెడ్డి ,పుష్పమ్మ మణెమ్మ పెంటయ్య అనిత సెక్యూరిటీ హెడ్ గార్డ్ రామకృష్ణ ,నాగర్ ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ధరూర్ కట్ట బీర లింగేశ్వర స్వామి ఆదిగొండ వారి బండారు పెద్ద దేవుళ్ళ మహోత్సవాలు



ధరూర్ మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని బిర లింగేశ్వర స్వామి మహోత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నారు శనివారం ఉదయం స్వామి వారి పల్లకి సేవ సాయంత్రం గంగా పూజ నేడు జ్యోతి కార్యక్రమం దామిడి కార్యక్రమం మరియు పిల్లలకు పట్టం కార్యక్రమం రేపు శ్రీ బీరప్ప దేవుని బండారు కార్యక్రమం ఉంటుంది ఇట్టి కార్యక్రమము సుమారు 100 సంవత్సరాల కిందట జరిగిందని పెద్దలు అంటున్నారు.ఇన్ని సంవత్సరాల నుండి మళ్లీ మొట్టమొదటిసారిగా ధరూర్ కట్ట భీమ లింగేశ్వర స్వామి ఆదిగొండ వారి బండారు పెద్ద దేవుళ్ళ మహోత్సవాలు జరుపుచున్నవి. కావున ఇట్టి పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందగలరు కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలకు పియస్ అవుసలికుంట విద్యార్థులు ఎంపిక



లింగాల, మేజర్ న్యూస్: చదువు పేదరికం అడ్డు కాదని, తగిన ప్రోత్సాహం ఉంటే విజేతలుగా నిలుస్తారనేదానికి గురుకుల పాఠశాలల ప్రవేశ ఫలితాలే నిదర్శనం. వివరాలలోకి వెళ్లితే మండల పరిధిలోని అవుసలికుంట గ్రామానికి చెందిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 2024-2025 విద్యా సంవత్సరానికి గురుకుల పాఠశాలలకు ఐదవ తరగతి ప్రవేశానికి ఎంపికయ్యారు. స్థానికుడైన మాజిక కార్యకర్త గద్ద శ్రావణ్ కుమార్ సహకారంతో 14 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాయగా 6 మంది విద్యార్థులు గురుకులాలకు ఎంపికైనట్లు తెలిపారు. దండుగుల యశ్వంత్ (మహాత్మ జ్యోతిరావు పూలే స్కూల్ అంబటిపల్లి),గద్ద వాసవి,చాలగొండ ఆరాధ్య( సోషల్ వెల్ఫేర్ స్కూల్ వంగూర్), మన్యం సుస్మిత, మన్యం తేజస్విని (సోషల్ వెల్ఫేర్ స్కూల్ కొల్లాపూర్), చారకొండ సాయి ప్రసన్న సోషల్ వెల్ఫేర్ స్కూల్ మన్ననూర్ కు ఎంపికైనారు. మిగతా విద్యార్థులు వెయిటింగ్ లిస్టులో ఉన్నారు.ఎంపికైన విద్యార్థులని ప్రధానోపాధ్యాయులు రాములు,ఉపాధ్యాయులు అభినందించారు. బిఎ బిఈడి,యం ఏ తెలుగు పూర్తి చేసిన నిరుద్యోగ యువకుడు శ్రవణ్ కుమార్ సామాజిక దృక్పథంతో విద్యార్థులకు ఉదయం,సాయంత్రం వేళల్లో ఉచితంగా గురుకుల ప్రవేశ పరీక్ష కోసం శిక్షణ ఇస్తూ చదివిస్తూ పరీక్షలు ఎలా రాయాలో మెలుకువలను నేర్పించాడు. అవుసలికుంట గ్రామంలో 2014 నుంచి ఇప్పటివరకు 108 మంది విద్యార్థులు వివిధ గురుకుల పాఠశాలలకు సీట్లు సాధించడానికి ప్రేరణ కలిగించిన శ్రవణ్ కుమార్ సేవలు స్ఫూర్తిదాయకమని హెచ్ యం రాములు హర్షం వ్యక్తంచేశారు.

## బహిరంగ సభాస్థలిని పరిశీలించిన నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు



గద్వాల మేజర్ న్యూస్ : నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ స్థాయి భారీ బహిరంగ సభాస్థలి బిజినపల్లి మండల కేంద్రం వనపర్తి రోడ్ వద్ద ఏర్పాటు చేసేందుకు గాను తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మరియు నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి , గద్వాల జిల్లా జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత, వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి,నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, లతో కలిసి సభాస్థలిని పరిశీలించి, భారీ ఎత్తున ఏర్పాటు చేసేందుకు గాను సిద్ధమౌతున్నట్లు ప్రజాప్రతినిధులు తెలిపారు.

## పోలీస్ తనిఖీల్లో ఏలాంటి రశీదులు లేని 1,14,900/- రూపాయలు సీజ్



గద్వాల మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికల కోడ్ లో బాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలో, సరి హద్దు చెక్ పోస్టు లలో పోలీస్ అధికారులు చేపడుతున్న వాహన తనిఖీలలో భాగంగా ఏలాంటి రశీదు లేని 1,14,900/- రూపాయలను పోలీస్ అధికారులు సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీ కి అప్పగించినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. కేటీ దొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో ని నందిన్నే చెక్ పోస్టు దగ్గర తనిఖీ చేయగ ఒక వాహనం లో ఏలాంటి రశీదు లేని 52,000/- రూపాయలు, ఉండవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పుల్లూరు చెక్ పోస్ట్ దగ్గర 62,900/- రూపాయలను (మొత్తం 1,14,900/- రూపాయలు) గుర్తించి సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి పోలీస్ అధికారులు అప్పగించినట్లు ఎస్పీ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జోగులాంబ గద్వాల్ జిల్లా పరిధిలో ఎవరైన 50 వేల రూపాయల కొద్ది ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఒక వేళ తీసుకెళ్తే తగిన రశీదులు ,పత్రాలు వాటి వివరాలు వెంట తీసుకెళ్ళాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

## లెప్రసీ కాలనీ పేదలకు నిత్యవసర సరుకుల పంపిణీ



పాలమూరు మేజర్‌న్యూస్: ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్( ఏఐబిఈ ఏ)79వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శనివారం మహబూబ్నగర్ డిస్ట్రిక్ట్ బ్యాంకు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రియాబిలిటేషన్ సెంటర్ లెప్రసీ కాలనీలో ఉన్న పేద ప్రజలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహబూబ్నగర్ బ్యాంకు ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి తిరుమల్ రెడ్డి, ప్రెసిడెంట్ జెట్టి రాజేష్ అలాగే ఏఐబీయూసీ ప్రధాన కార్యదర్శి రామ్మోహన్ పాల్గొని మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగుల తరఫున పేద ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. 1946 లో ఏర్పాటు అయ్యిందని, 79సంవత్సరాలు ఉద్యోగుల సమస్యలు, హక్కుల కోసం పోరాడుతూ ఉద్యోగులను చైతన్యం చేస్తున్నదన్నారు. ప్రైవేట్ సెక్టార్ లో వున్న బ్యాంకు లను ప్రభుత్వం చేయటం లో ముఖ్య పాత్ర పోషించిందన్నారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు, కెనరా బ్యాంక్, కోటక్ మహేంద్ర, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు త్రిమూర్తి,కెనరా బ్యాంకు నుంచి రెహ్మాన్, నవీన్,నారాయణ గుర్రం శ్యామ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది

### - బిజెపి ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్



**చిన్నంబావి మేజర్ న్యూస్:** చిన్నంబావి మండల కేంద్రంలోని వెలటూరు గ్రామంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. చిన్నంబావి మండల బిజెపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మండల ప్రజల చిరకాల కోరిక అయిన వెల్టూర్ గుందిమల్ల బ్రిడ్జి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ బిజెపి ఎంపీగా గెలిపించాలన్నారు. కేంద్రంలో బిజెపి 400 సీట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ప్రభుత్వం ఏర్పాటు చేసిన తక్షణమే గొందిమల్ల వెల్టూరు బ్రిడ్జిని, అలంపూర్ నుండి చిన్నంబావి మీదుగా హైవే నిర్మించి త్వరగా పనులు పూర్తయ్యేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్లేని సుధాకర్ రావు, జగ్గరి శ్రీధర్ రెడ్డి, సంపత్ కుమార్, జింకల కిరణ్ కుమార్, డి ఎన్ రాము, లవన్న నాయుడు పాల్గొన్నారు.

## పెద్దల సమక్షంలో ప్రేమ పెళ్లి



**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** మిడ్జిల్‌లో శనివారం ఓ ప్రేమ జంటకు పెద్దల సమక్షంలో పెళ్లి జరిగింది. వివరాలిలా ఉన్నాయి నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం నంది వడ్డేమాన్ కు చెందిన రాము కల్వకుర్తిలోని ప్రైవేట్ బ్యాంకులో పనిచేస్తూ ఉండేవాడు. మిడ్జిల్ మండల%శీ% బోయిన్పల్లి గ్రామానికి చెందిన విజయ గత ఆరు నెలలుగా ప్రేమించుకున్నారు పెళ్లి చేసుకోవాలని అబ్బాయిని అడగగా నిరాకరించడంతో ప్రేమించి మోసపోయా నని పోలీస్ స్టేషన్‌లోఫిర్యాదు చేసిందిశనివారంనాడు ఇరుకుటుంబ సభ్యులను పెద్దల సమక్షంలో తల్లిదండ్రులతో మాట్లాడి వివాహం జరిపించారు.

## సాయి బాబా దేవాలయంలో పూజలు చేసిన ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డికి మరో సారి ఎంపీ అభ్యర్థిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆరెస్ పార్టీ తరపున అవకాశం కల్పించడం వల్ల మన్నే శ్రీనివాస్ రెడ్డి తన స్వగ్రామం లో ఉన్న సాయి బాబా దేవాలయంలో ఆయన ఇద్దరు సతీమణుల సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి సాయి బాబా ఆశిస్సులతో మరోసారి ఎంపీ గా గెలుపొందాలని దేవుని పూజించారు. తన సన్నిహితులతో శుక్రవారం మొదటి సెట్ నామినేషన్ దాఖలు చేయించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆరెస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పేట సమస్యాత్మక గ్రామాలలో ఫ్లగ్ మార్చ్ నిర్వహించిన పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ప్రజల్లో చైతన్యం నింపేందుకు, స్వేచ్ఛగా ఓటు వేయడానికి వారిని ప్రోత్సహించేందుకు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై కృష్ణదేవ్ ఆధ్వర్యంలో సమస్యాత్మక గ్రామాలైన అమ్మి రెడ్డి పల్లి, బోయిన్ పల్లి గ్రామాలలో లోకల్ పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (%ుదీూ%) ఫ్లగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణదేవ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలను పోలింగ్ ప్రక్రియలో పాల్గొనకుండా నీరుత్సాహపరిచే కొన్ని అసాంఘిక శక్తులను, ఎన్నికల సమయంలో తిరుగుబాటు కార్యకలాపాలు పెరగకుండా ప్రజల్లో విశ్వాసం నింపేందుకు కేంద్ర సాయుధబలగాలచే సమస్యత్మక గ్రామాలలో ఫ్లగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, లోకల్ పోలీసులు పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరిన కొండాపూర్ ఎంపీటీసీ జ్యోతి అంబదాస్



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని కొండాపూర్ ఎంపీటీసీ జ్యోతి అంబదాస్ తిరిగి సొంత గూటికి చేరారు. అంబదాస్ తో పాటు అజిలాపూర్ మాజీ సర్పంచ్ ఆంజనేయులు మాజీ ఉపసర్పంచ్ హన్మంత్ రిటైర్ టీచర్ రాములు నాయక్ భాస్కర్ నాయక్ వారితో పాటు 40 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. జడ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువ వేసి పార్టీలోకి సాధరంగ ఆహ్వానించారు. ఎంపీటీసీ అంబదాస్ మాట్లాడుతు దేవుడిలాంటి అనిరుద్ రెడ్డికి ఇన్నాళ్లు దూరంగ ఉండడం వలన చాలా మనో వేదనకు గురైయాను మళ్ళీ అనిరుద్ రెడ్డి దూష్యంత్ రెడ్డిలను కలిశాకనాకుమళ్ళీ కొత్తగ ఉత్సహం కలిగింది ఇకపైతనజీవితం మొత్తం జనంపల్లి బ్రదర్స్‌కెఅంకితంఅని అన్నారు.

## యువతీ యువకులు నామినేషన్ ప్రక్రియలో పాల్గొనాలి : దయానంద్ ముదిరాజ్



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** ఎంపీ స్థానాలలో యువతీ, యువకులు భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుతో పాటు నామినేషన్ ప్రక్రియలో పాల్గొన్నాలని వనపర్తి నియోజకవర్గ కాంటెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ ఎం.పి స్థానాలకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభమం య్యందని , నామినేషన్ ప్రక్రియ పార్టీలకు కొందరి వ్యక్తులకు సంబంధించినది కాదని, ప్రతి ఒక్కరి హక్కుగా భావించాలన్నారు. గత ఎమ్మెల్యే ఎన్నికలలో స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థుల ఓట్లు ప్రాధాన్యం సాధించాయని ఆయన తెలిపారు. మన చుట్టూ ఉన్న సమస్యలపై మారుతున్న రాజకీయ పరిణామాలపై విద్యావంతులు, మేధావులు, సామాజిక వేతలు ఆలోచించాలని, రేపటి భవిష్యత్ తరాలకు మార్గదర్శకులుగా ఉండాలని విద్యా వంతులు మనకు ఎందుకు అనుకుంటే భావితరాల భవిష్యత్ పై ప్రభావం పడుతుందని ఆయన తెలిపారు.

## పోలీస్ తనిఖీల్లో నగదు సీజ్



**వనపర్తి రూరల్ ,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామ శివారులో గల తిరుమలాయగుట్ట దగ్గర శనివారం తనిఖీల్లో భాగంగా పోలీసులు రూ. 1లక్ష 50వేల నగదు సీజ్ చేశారు. రోజు వారి తనిఖీల్లో భాగంగా తిరుమలాయగుట్ట దగ్గర వనపర్తి రూరల్ పోలీసులు తనిఖీ చేయగా సవాయిగూడెం గ్రామానికి చెందిన సాని భాస్కర్ రెడ్డి తండ్రి చిన్న గోపాల్ రెడ్డి (36) ,వృత్తి వ్యవసాయము రూ. 1లక్ష 50వేలు నగదు మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి తెలిపారు.

## బుద్ధారం గండి చెక్ పోస్ట్ దగ్గర 3,90,000 సీజ్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం బుద్ధారం గండి చెక్ పోస్ట్ దగ్గర శనివారం వాహనాల అంతానికి చేస్తుండగా మూడు లక్షల 90 వేల రూపాయలు ఇలాంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న రూపాయలను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి తిమ్మాయిపేట మండలం నేరెళ్లపల్లి గ్రామానికి చెందిన ఎం రాజేష్ నేరెళ్లపల్లి గ్రామానికి వనపర్తికి కారులో 3 లక్షల 90 రూపాయలు ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకువస్తుండగా పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

## పురుగుల మందు త్రాగి వ్యక్తి మృతి

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బాపాన్ పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి అతహత్య చేసుకున్న విషాద సంఘట చోటు చేసుకుంది గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన కన్కప్ప (50 )శనివారం మధ్యాహ్నప్రాంతంలో ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో పురుగుల మందు త్రాగి ఆత్మ.హత్య చేసుకున్నట్లు భాదితునీ కుటుంబ సభ్యులు తెలిపారు ఈ విషయం గమనించిన కుటుంబ సభ్యులు పేట ఆసుపత్రి కి తరలించారు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు వాస్తవంగా ఇంటి స్థల వివాదంలో గత కొన్ని నెలలుగా ఇరు కుటుంబాల మధ్య గొడవలు నడుస్తున్నావి ఈ వివాదం వలనే మా నాన్న ఆత్మహత్య చేసుకున్నాడని భాధితుని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

## ప్రచార రథాలను జెండా ఊపి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.!



**పెబ్బేర్ మేజర్ న్యూస్ :** పెబ్బేరు మండల కేంద్రంలోని సుభాష్ చౌరస్తా నందు నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపే లక్ష్యంగా ఉమ్మడి పెబ్బేరు మండలంలో... ప్రచార రథాలను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ మరియు నాగర్ కర్నూల్ ఇన్చార్జి గంధం రాజశేఖర్ తో పాటు జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు గంధం రంజిత్ కుమార్ మరియు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి....జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ గంధం రాజశేఖర్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు గంధం రంజిత్ కుమార్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, పెబ్బేరు పట్టణ ఎస్సీ సెల్ కార్యదర్శి దూపం సర్వేష్, పెబ్బేరు మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి డి వెంకటేష్, శ్రీ రంగాపూర్ మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జే ఆశన్న, మాలపల్లె మాజీ సర్పంచ్ %శీ% సురేందర్ గౌడ్, లికొంతం దయాకర్ రెడ్డి, వెంకటయ్య నాయుడు,మోతే రాములు, ఎద్దుల సతీష్,అడ్డకుల రాజు,ఎల్లారెడ్డి, సత్యనారాయణ, సుధాకర్ గౌడ్, శివ సాయి, చెలిమిల రాములు, జగదీశ్వర్ రెడ్డి, బొట్టు శీను,గుండ్రాతి నరసింహ గౌడ్, తాటిపాముల వెంకటయ్య, సాయి మరియు ఉమ్మడి పెబ్బేరు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు... తదితరులు పాల్గొన్నారు.

## వయో వృద్ధులకు ఓటింగ్‌కు ప్రత్యేక సదుపాయాలు కల్పన పై అవగాహన




**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** శనివారం నాడు మహబూబ్ నగర్ పట్టణంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం భవనంలో స్వీప్ ఓటింగ్ ప్రచార కార్యక్రమం నిర్వహించబడింది. ఎన్నికల ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు "సీనియర్ సిటిజన్స్" (వయోధికులకు) ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. ప్రత్యేక నోడల్ అధికారిణి జరీనా బేగం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వయోధికులకు ఓటింగ్ లో కల్పిస్తున్న ప్రత్యేక సదుపాయాల గూర్చి వివరించారు. ఈ సందర్భంగా స్వీప్ నోడల్ అధికారి మాట్లాడుతూ ఓటరు చైతన్యం కొరకు రాష్ట్ర ఎన్నికల సంఘం పలు కార్యక్రమాలు చేపడుతోందని,వయోధికులు పోలింగ్ విధానాలను ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. 85 సం. దాటిన వయోధికులకు వారి ఇంటివద్దే ఓటు వేసుకునేలా "హోం ఓటింగ్" సౌకర్యం కలదని, అందుకు గాను ఫారం-12డి లో దరఖాస్తు చెసుకోవచ్చని, "సక్షమ్ ఆప్" ద్వారా తమ వివరాలు నమోదు చేసుకోవాలని అన్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో వీల్ ఛైర్, ర్యాంప్ తదితర సౌకర్యాలు ఏర్పాటు చేస్తారని అన్నారు. 18 సం. దాటిన ప్రతీ ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడానికి కృషి చేయాలని అన్నారు. వికలాంగులు, సీనియర్ సిటిజన్ల కొరకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి స్వీప్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తామని అన్నారు. "ఎన్నికల పర్వం, దేశానికి గర్వం" అనే నినాదంతో ఓటర్లందరూ ఓటింగ్ లో పాల్గొనేలా తమ బంధువులు, సమీప ఓటర్లను చైతన్యం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ అనీల్, నోడల్ అధికారి సిబ్బంది వెంకటేశం, మాసూం బాబా, సాధిక్ మరియు 40 మందికి పైగా సీనియర్ సిటిజన్ ఓటర్లు పాల్గొన్నారు.

## గురుకుల ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సాందీప పాఠశాల విద్యార్థులు



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** సాందీప పాఠశాల విద్యార్థులు శుక్ర వారం వెలువడిన గురుకుల ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి 13 సీట్లు సాధించిన ట్లు పాఠశాల కరస్పాండెంట్ కాంతయ్య ప్రిన్సిపాల్ కృష్ణయ్య తెలిపారు. ఉపాధ్యాయులు సుధాకర్, నవీన్, అశోక్, రేవతి,రాగిణి, కవిత, పాతిమా, శ్రీలత, రేష్మా, అశ్విని మరియు స్కూల్ యాజమాన్యం గురుకులలో 13 సీట్లు సాధించిన విద్యార్థి విద్యార్థినిలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అధికారులుగ్రామాలలో త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**వంగూరు మేజర్ న్యూస్.** మండలంలోని గ్రామాలలో తాగునీటి సరఫరా పై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శనివారం ఎంపీపీ బీమమ్మ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రత్యేకించి త్రాగునీరు విద్యుత్తు వ్యవసాయం శాఖలపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో ప్రజలు ఇబ్బందులు పడకుండా త్రాగునీటి సరఫరా పై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. సర్వసభ్య సమావేశానికి సంబంధిత శాఖల అధికారులతో పాటు డివిజన్ అధికారులు కూడా తప్పకుండా హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కె వి ఎన్ రెడ్డి వైస్ ఎంపీపీ సంధ్య ఎంపీడీవో విజయభాస్కర్ సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి జిల్లా కోఆప్షన్ మెంబర్ హమీద్ ఎంపీటీసీలు సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక అధికారులుపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సలేశ్వరం జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

**- నిబంధనలతో 22 నుంచి 24 వరకు అటవీశాఖ అనుమతి**

**- వాహనదారులకు టోల్ గేట్ ఛార్జీలు విధింపు**

**లింగాల,మేజర్ న్యూస్:** మండలపరిధిలోని అప్పాపూర్ చెంచుపెంట గ్రామపంచాయతీ లోతట్టు ప్రాంతం లోని సలేశ్వరం లింగమయ్య జాతర ఉత్సవాలను ఈనెల 22 నుంచి 24 వరకు పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు నిమగ్నమయ్యారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ అభయారణ్యంలో సలేశ్వరం జాతరకు నిబంధనలతో అటవీశాఖ అధికారులు అనుమతి ఇచ్చారు. శనివారం అటవిశాఖ అధికారులు జాతరకు వచ్చే భక్తుల కోసం తగు సూచనలు చేస్తూ ఫ్లెక్సీలను విడుదల చేశారు. రాష్ట్రం నలుమూలల నుం చి వచ్చే భక్తుల వాహనాలకు అమ్రాబాద్ మండలం మన్ననూర్ చెక్ పోస్టువద్ద అదేవిధంగా ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చే భక్తుల కోసం దోమలపెంట చెక్ పోస్ట్ వద్ద టోల్ గేట్ రుసుము వసూలు చేసే విధంగా అటవిశాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. కారు, జీపు, లారీ, బస్సు, డిసిఎంలకు టోల్‌గేట్ రుసుము రూ.1000లు ట్రాక్టర్, ఆటోలకు రూ.500లు, టూవీల్లర్స్ వంద రూపాయలు టోల్‌గేట్ రుసుముగా అటవీశాఖ అధికారులు విధించారు. సలేశ్వరం విచ్చేస్తున్న భక్తులు అటవీశాఖ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని లేనట్లయితే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. భక్తులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మార్గమధ్యలో ఎక్కడ వాహనాలు నిలుపరాదని, మార్గమధ్యలో వంటలు వండడం, మద్యం సేవించడం, ప్లాస్టిక్ పారేయడం వంటివి చేయరాదని సూచించారు. కాలంచెల్లిన వాహనాలను తీసుకువచ్చి మార్గ మధ్యలో ఇబ్బంది పడవద్దని కోరారు దైవదర్శనంలో భక్తులందరు క్రమపద్ధతి పాటించాలని తోపులాట జరుపుటకు రాదని సూచించారు. అభయారణ్యంలో నిర్వహించే ఈ జాతరకు ప్రత్యేక బస్సులను నడుపుటకు వివిధ బస్ డిపోలకు చెందిన అధికారులు నిమగ్నమయ్యారు. మూడు రోజులపాటు ఉదయం 5 గం. ల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రత్యేక బస్సులు నడుపడానికి చర్యలు చేపట్టారు.

## మహబూబ్‌నగర్ లోక్ సభ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన ఎంఐఎం పార్టీ అభ్యర్థి మున్న బాషా



**గద్వాల ప్రతినిధి (మహబూబ్ నగర్), మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ లోక్ సభ స్థానానికి ఎంఐఎం పార్టీ అభ్యర్థిగా మున్న బాషా నామినేషన్ శనివారం దాఖలు చేశారు. ఈ సందర్భగా రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ ఎంఐఎం పార్టీ తరుపున శనివారం నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా ఎంఐఎం జాయింట్ సెక్రటరీ ఇమాముద్దీన్, ఎంఐఎం పార్టీ గద్వాల మండల అధ్యక్షుడు రఫీ, ఎంఐఎం పార్టీ పెబ్బేరు మండల అధ్యక్షుడు ఎండి ఆఫ్రోజ్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం హయాంలోనే గ్రామాలు అభివృద్ధి

**- ప్రజలు కాంగ్రెస్, బిజెపి పార్టీలను నమ్మకండి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాసరెడ్డి**





**కోయిలకొండ మేజర్‌న్యూస్:** తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మన్య శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం మండలంలో ఉన్న శే రి వెంకటాపూర్ గ్రామపంచాయతీ లోని బిఆర్ఎస్ పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు( మాజీ ఎమ్మెల్యే )రాజేందర్ రెడ్డి అధ్యక్షతన మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ,ఆల వెంకటేశ్వర్ రెడ్డి ,రామ్మోహన్ రెడ్డి హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణలో రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించి రైతులను ఆదుకున్న ఘనత కెసిఆర్ కు దక్కిందని తెలిపారు. అదేవిధంగా ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు అందాయని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు ప్రజలకు అందలేదని తెలిపారు. కాంగ్రెస్, బిజెపి మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, శేరి వెంకటపురం శ్రీధర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, భీ0 రెడ్డి మల్లయ్య యాదవ్, లక్కీ లక్ష్మణ్ గౌడ్, వాసు రాథోడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర పాలన బిజెపితోనే సాధ్యం

**- మోడీ పథకాలే మరోసారి గెలిపిస్తాయి - ఎన్నికల ప్రచారంలో ఎంపీ రాములు**





**లింగాల,మేజర్ న్యూస్:** దేశంలో సుస్థిర పాలన అందించే సత్తా, ఆర్థిక వ్యవస్థ ను అగ్రభాగాన నిలిపిన ఘనత బిజెపి ప్రధాని నరేంద్రమోడీ తోనే సాధ్యమని నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. శనివారం లింగాలలో రోడ్ షో నిర్వహిస్తూ షాపుల వద్దకు వెళ్లి అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి వివరిస్తూ బిజెపికి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో మోడీ హవా నడుస్తుందని, దేశం మరింత అభివృద్ధి చెందాలంటే మరోమారు మోడీ ప్రధాని కావాలని అన్నారు. ప్రధాని మోడి అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే మరోసారి బీజేపీని గెలిపిస్తాయని అన్నారు. ప్రపంచ దేశాల్లో భారత దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావడంలో ప్రధాని మోడీ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ అనుసరిస్తున్న విధానాలకు ఆకర్షితులై చాలామంది బిజెపిలో చేరుతున్నారని తెలిపారు. ఆర్థికంగా ప్రగతి పథంలో తీసుకెళ్తూ ప్రపంచ దేశాలలో భారత దేశాన్ని ముందు వరుసలో నిలిపారని అన్నారు. దేశంలో చారిత్రాత్మకమైన నిర్ణయాలతో దేశంలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఘనత నరేంద్ర మోడీ దక్కుతుందని, ముచ్చటగా మూడవసారి ప్రధానమంత్రిని చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా. పూర్తిగా విఫలమైందన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలహీన పడిందని, ఈసారి కందనూలు గడ్డమీద బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. మోదీ మూడోసారి అధికారంలోకి వస్తేన దేశం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. మోడీ ఆశీస్సులతో చిన్న వయసులోనే నాగర్ కర్నూల్ ఎంపీ సీటు పొందిన తన కుమారుడు భరత్ ప్రసాద్ ను పెద్ద మెజారిటీతో గెలిపించి మోడికి బహుమతిగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మంగ్య నాయక్, రేనయ్య , వెంకటశెట్టి, మండల బిజెపి అధ్యక్షులు సలేశ్వరం, శ్రీనివాసులు, విష్ణు చారి, నవీన్ అప్పాపూర్ మాజీ సర్పంచ్ బాల గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

## సహాయ రిటర్నింగ్ అధికారికి ఈవీఎంల అప్పగింత

**- జిల్లా ఎన్నికల అధికారితేజస్ నంద లాల్ పవార్**



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మొదటి ర్యాండమైజేషన్ అనంతరం ఈ వి.యం లను వనపర్తి సహాయ రిటర్నింగ్ అధికారి నగేష్ కు అప్పగించినట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ తెలిపారు. ఎన్నికల కమిషన్ సూచనల మేరకు బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్?, వీవీ ప్యాట్స్ లను పోలీసు బందోబస్తు మధ్య చిట్యాలలోని వ్యవసాయ మార్కెట్ యార్డు గోడౌన్ కు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. శనివారం ఆర్డీవో కార్యాలయ ఆవరణంలోని ఈ .వి.యం గోదాం నుండి ప్రజా ప్రతినిదుల సమక్షంలో క్లోజ్డ్ కంటైనర్ లో పోలీస్ భద్రతతో చిట్యాల వ్యవసాయ మార్కెట్ యార్డు గోడౌన్ కు ఈవీఎంలు తరలించారు. జిల్లా సహాయ రిటర్నింగ్ అధికారి యం. నగేష్, తహసిల్దార్ యాదగిరి, రమేష్ రెడ్డి, భాజపా ప్రతినిధులు దాసరాజు ప్రవీణ్, కుమారస్వామి, సీపీఎం ప్రతినిధి పరమేశ్వరాచారి, కాంగ్రెస్ ప్రతినిధి వేణాచారి, బీఎస్పీ నుంచి భరత్, తెదేపా ప్రతినిధి శేఖర్, ఎంఐఎం ప్రతినిధి రహీమ్ ల సమక్షంలో ఈవీఎంల తరలించడం జరిగింది.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, చారగాండ, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర, ఉప్పునుంతల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456